08-08-2023 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

"మధురమైన పిల్లలూ - సంగమయుగము బ్రాహ్మణుల కొరకు కళ్యాణకారీ అయినది, అందుకే సదా నషాలో ఉండాలి, ఏ విషయం గురించి చింతించకూడదు"

ప్రశ్న:- ఎవరి అవస్థ అయితే బాగుంటుందో, వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- వారికి ఏ విషయంలోనూ ఏడుపు రాదు, వారు వాడిపోరు, దుఃఖము లేక పశ్చాత్తాపము కలుగదు. ప్రతి దృశ్యాన్ని సాక్షీగా అయి చూస్తారు. ఎప్పుడూ కూడా ఎందుకు, ఏమిటి అన్న ప్రశ్నలు వేయరు. ఎవరి నామ-రూపాలను గుర్తు చేయరు, ఒక్క బాబా స్మృతిలో హర్షితముఖులుగా ఉంటారు.

(మాతేశ్వరి గారు శరీరాన్ని త్యజించిన తర్వాత 25-06-65 నాడు ఈ మహావాక్యాలను బాప్ దాదా వినిపించారు, దయచేసి అదే ధ్యాసతో చదవగలరు)

పాట:- మాతా ఓ మాతా...

ఓం శాంతి. అనంతమైన తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి అని మధురమైన పిల్లలకు ఆజ్ఞ లభించింది. నామ-రూపాలు కల పిల్లలు ఎవరెవరైతే తండ్రి సేవలో ఉన్నారో, వారి ద్వారా ఈ జ్ఞానము మరియు యోగము గురించి వినాలి. వారు కూడా తండ్రిని స్మృతి చేయండి అనే వినిపిస్తారు ఎందుకంటే వారసత్వం వారి నుండే లభిస్తుంది. మమ్మా కూడా ఇదే వినిపిస్తారు, పిల్లలు కూడా ఇదే వినిపిస్తారు - శివబాబాను స్మృతి చేయండి అని. పిల్లలైన మీరు ఇక్కడ శివబాబా స్మృతిలో కూర్చున్నారు, మీరు ఏ విషయంలోనూ చింతించకూడదు ఎందుకంటే మీరు అనంతమైన తండ్రి నుండి ఈ వారసత్వాన్ని తీసుకుంటున్నారు. ఇక్కడ ఎవరైనా శరీరాన్ని వదిలి వెళ్తే, మనం అంటాము - ఇది కూడా నిశ్చితమే, కల్పక్రితం కూడా ఇది జరిగింది ఎందుకంటే డ్రామానుసారంగా కూడా నడవాల్సి ఉంటుంది కదా, అప్పుడు ఏ చింతా ఉండదు. ఈ రోజు మమ్మా వెళ్ళిపోయారు, రేపు ఇంకొకరు ఎవరో వెళ్ళిపోతారు, అయినా సరే తండ్రి మురళిని తప్పకుండా వినిపించాల్సి ఉంటుంది. బాబా పిల్లలైన మీకు కొత్త-కొత్త పాయింట్లను వినిపిస్తారు, వాటి అర్థాన్ని వివరిస్తూ ఉంటారు మరియు అందరికీ ఇదే చెప్తారు - పిల్లలూ, తండ్రిని స్మృతి చేయండి, ఏ నామ-రూపాలలోనూ చిక్కుకోకండి. ఈ జ్ఞానము పిల్లలందరి కోసము ఉంది. ముందుముందు ఇంకా ఎన్నో అద్భుతమైన విషయాలను చూసేది ఉంది. ఈ సమయంలో ఉన్నదే దుఃఖపు విషయాలు ఉన్నాయి కానీ మనకు ఆ దుఃఖము గురించి చింత ఏమీ లేదు. చూడండి, ఈ బాబాకు (సాకారునికి) ఏ విధమైన చింతా లేదు ఎందుకంటే వీరికి తెలుసు - నేనైతే బాబానే స్మృతి చేయాలి, నేను బాబా నుండే వారసత్వాన్ని తీసుకోవాలి అని. బాబా అర్థం చేయించారు - రచన నుండి వారసత్వమేమీ లభించదు, రచనకు రచయిత నుండి వారసత్వం లభించాలి, అందుకే రచన (పుత్రులు మరియు పుత్రికలు) ఎవరైతే ఉన్నారో, వారు ఆ ఒక్క రచయితనే స్మృతి చేయాలి, ఏమి జరిగినా సరే వారినే స్మృతి చేయాలి. ఒకవేళ ఇటువంటి విఘ్నమేదైనా వచ్చినా కానీ ఇందులో సంశయం యొక్క విషయమేదీ లేదు ఎందుకంటే ఒక్క శివబాబానే స్మృతి చేయాలి, ఇందులోనే పిల్లల కళ్యాణముంది. ఒకవేళ ఎవరైనా మంచి సేవను చేస్తూ-చేస్తూ వెళ్ళిపోతే - అలా వెళ్ళేవారు వెళ్ళి ఇంకోచోట పాత్రను అభినయించవలసి ఉందని అర్థం చేసుకోవాలి. ఏదో ఒక కళ్యాణార్థమే ఇదంతా జరుగుతుంది ఎందుకంటే తండ్రి కళ్యాణకారి మరియు బ్రాహ్మణుల ఈ సంగమయుగం కూడా కళ్యాణకారి. ప్రతి విషయములోనూ కళ్యాణముందని అర్థం చేసుకుని నషాలోనే ఉండాలి ఎందుకంటే మనము ఈశ్వరీయ సంతానము. ఈశ్వరుడి నుండి వారసత్వాన్ని తీసుకుంటారు, ఒకవేళ వారసత్వాన్ని తీసుకుంటూ, తీసుకుంటూ ఎవరైనా వెళ్ళిపోతే తప్పకుండా వారికి ఇంకేదో పాత్ర ఉంటుంది, ఇంతకన్నా పెద్ద కార్యాలు ఏవో చేయవలసి ఉంటుంది.

అహో సౌభాగ్యము! కల్పపూర్వము వలె తండ్రికి సహాయకులుగా అయ్యే పాత్ర మనకే ఉంది. సహాయకులుగా అవుతూ-అవుతూ కొందరు మామూలుగా కూడా మరణిస్తారు. ఇదంతా డ్రామానుసారంగానే జరుగుతుందని మనము భావిస్తాము, ఎవరైనా వెళ్ళిపోతే ఏమయ్యింది? మనము వారి కొరకు ఏమీ చేయనవసరం లేదు, మనదంతా గుప్తము. వాస్తవానికి ఎవరికైతే ఎప్పుడూ కన్నీళ్ళు రావో, వారి అవస్థయే మంచిది. మమ్మా శరీరము వదిలేశారు, ఇప్పుడిక ఏమవుతుంది అని కూడా ఎప్పుడూ భావించకండి. కన్నీళ్ళు వచ్చాయంటే ఫెయిల్ అయిపోతారు ఎందుకంటే తండ్రి కూర్చునే ఉన్నారు కదా, వారే మనందరికీ వారసత్వాన్ని ఇస్తున్నారు. వారు అమరుడు, వారి కొరకు ఎప్పుడూ ఏ

కన్నీళ్ళూ రావలసిన అవసరం కూడా లేదు. మనమైతే స్వయము కూడా సంతోషంగా శరీరాన్ని వదిలేందుకు పురుషార్థం చేస్తున్నాము. మమ్మా కూడా ఏదో కార్యార్థము ఈ సమయంలో వెళ్ళవలసి ఉంది, ఇది కూడా డ్రామాయే. ఎవరైనా తమ అవస్థ అనుసారంగా శరీరాన్ని వదిలితే అందులో వారి కళ్యాణము ఉంది. చాలా మంచి ఇంట్లో జన్మ తీసుకొని అక్కడ కూడా ఎంతో కొంత తమ సంతోషాన్ని అందిస్తారు. చిన్న-చిన్న పిల్లలు కూడా అందరినీ సంతోషపరుస్తారు. అందరూ వారిని ఎంతో మహిమ చేస్తారు. కావున డ్రామా పైన, తండ్రి పైన పిల్లలు ఆధారపడి ఉండాలి. ఏది జరిగినా సరే, క్షణ-క్షణమూ... అది డ్రామాలో నిశ్చితమై ఉంది. ఇలా భావిస్తూ సంతోషంలో సదా హర్షితంగా ఉండాలి.

మనం ఎవరి నామ-రూపాలలోనూ చిక్కుకోకూడదు. ఇది శరీరము, ఇది తప్పకుండా పోవలసిందే అని మనకు తెలుసు. ప్రతి ఒక్కరి పాత్రా నిశ్చితమై ఉంది, మనం ఏడిస్తే, ఏడ్చినంతమాత్రాన వారి పాత్ర మారిపోతుందా, అందుకే పిల్లలు పూర్తిగా అశరీరిగా, శాంతిగా మరియు హర్షితముఖులుగా ఉండాలి. అఖండమైన, స్థిరమైన రాజ్యాన్ని తీసుకోవాలి అంటే ఆ విధంగా తయారవ్వాలి కూడా. ఏదైనా అనుకోకుండా జరిగితే - ఇది డ్రామాలో నిశ్చితమై ఉంది, ఇందులో చింతించవలసిన విషయమేమీ లేదు అని అంటారు. కల్పపూర్వం కూడా ఇలాగే జరిగింది. అనుకోని సంఘటనలైతే జరిగేదే ఉంది, నడుస్తూ-నడుస్తూ ఉండగా భూకంపాలు వస్తాయి. మీలో ఎవరూ మరణించరు అని కూడా కాదు, అలా కాదు. ఎవ్వరైనా మరణించవచ్చు, ఏదైనా అనుకోని సంఘటన జరుగవచ్చు, అందుకే బాబా అర్థం చేయిస్తారు - పిల్లలూ, ఎల్లప్పుడూ తండ్రి స్మృతిలో, నషాలో ఉండండి. ఇందులో ఎవరికి ఏ పాత్ర లభిస్తే, వారు దానిని అభినయిస్తారు, ఇందులో మనం చేసేదేముంది. మన జ్ఞానమే అటువంటిది - అమ్మ మరణించినా హల్వా తినాలి, అనగా జ్ఞాన రత్నాలను ఇవ్వాలి. బాబా అంటారు, ఒకవేళ ఈ బాబా వెళ్ళిపోయినా... పిల్లలైన మీకు - మేము శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకోవాలి, వీరి నుండైతే తీసుకునేది లేదు అన్న జ్ఞానమైతే లభించింది. తండ్రి అంటారు, ఈ పిల్లలందరూ ఎవరైతే ఉన్నారో, వీరు నా నుండి వారసత్వాన్ని తీసుకొని ఇతరులకు మార్గము చూపిస్తారు. పిల్లలైన మీరు అంధులకు చేతికర్రగా అవ్వాలి, తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ప్రతి ఒక్కరి పైనా దయ చూపించాలి. పాపం వీరు దుఃఖితులుగా ఉన్నారు, వీరికి సుఖపు మార్గాన్ని చూపించాలి అన్నదే మీ పురుషార్థము. ఈ ప్రపంచంలో ఒక్క తండ్రి తప్ప సుఖపు మార్గాన్ని చూపించేవారు ఇంకెవ్వరూ లేరు. ముక్తిప్రదాత, దుఃఖహర్త, సుఖకర్త ఒక్కరే, వారినే స్మృతి చేయాలి.

ఇక్కడ ఏమి జరిగినా కానీ, దుఃఖము యొక్క విషయమేమీ ఉండకూడదు. మీ మమ్మా సర్వీసబుల్, అందరికన్నా నంబరు వన్ అని మహిమ చేయబడతారని మనకు తెలుసు. వారి చేతిలో సితారను చూపిస్తారు, తప్పకుండా జగదాంబ అనగా మాతేశ్వరి చాలా బాగా అర్థం చేయించేవారు. వారు కూడా - శివబాబాను స్మృతి చేయండి, నన్ను స్మృతి చేయకండి అనే చెప్పేవారు. మన్మనాభవ, మధ్యాజీభవ - ఈ రెండు పదాలు ప్రసిద్ధమైనవి. మిగిలినదంతా విస్తారము.

కావున ఎటువంటి పరిస్థితిలోనూ - ఇదేమిటి, ఇలా ఎందుకు జరిగింది... అంటూ ఎవరికైనా ఏదైనా సంశయం కలిగితే, దాని వల్ల తమను తామే నష్టపర్చుకుంటారు. పిల్లలైన మీకు ఎటువంటి పరిస్థితిలోనూ దుఃఖము అనుభవమవ్వకూడదు. అనారోగ్యం ఉన్నా, ఇంకేమున్నా... ఇదంతా కర్మభోగము. బాబా, ఇదేమిటి - అని బాబాను అడుగుతారు. బాబా అంటారు - ఇది మీ కర్మభోగము. ఒకవేళ ఏ విషయమైనా డ్రామాలో ముందు నుండే వినిపించేది లేకపోతే నేను ఎలా చెప్పగలను...! ఈ బాబా కూడా సాక్షీగా అయి చూస్తారు, కావున పిల్లలు కూడా సాక్షీగా అయి చూడాలి మరియు తండ్రి స్మృతిలో ఈ నషాలో ఉండాలి - మేము ఈశ్వరీయ సంతానము, ఈశ్వరుని మనుమలము మరియు మనుమరాళ్ళము, ఈశ్వరుడి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము అని. మమ్మా కూడా ఈశ్వరుని వారసత్వాన్ని తీసుకుంటూ, తీసుకుంటూ శరీరాన్ని వదిలేసారని మనకు తెలుసు. మనలోని ప్రతి ఒక్కరూ తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయాలి, అంతే. మొత్తం ఆధారమంతా పురుషార్థంపైనే ఉంది. ఎంతగా మనం చదువుకుంటామో, అంతగా ఉన్నతమైన పదవిని పొందుతామని, ఉన్నతమైన యువరాజులుగా అవుతామని పిల్లలు కూడా అర్థం చేసుకోగలరు. సూర్యవంశీయులలో కూడా యువరాజు, యువరాణులు ఉంటారు, అలాగే చంద్రవంశీయులలో కూడా యువరాజు, యువరాణులు ఉంటారు. కావున పిల్లలు చదువును చదువుకోవాలి, ఏమి జరిగినా సరే తప్పకుండా చదువుకోవాలి. ఎవరికైనా తల్లిదండ్రులు మరణిస్తే, పిల్లలు చదువును వదిలేస్తారా, లేదు. కావున మీరు కూడా చదువును రోజు చదువుకోవాలి. మీరు ఒక్క రోజు కూడా చదువును వదలకూడదు. సేవను

కూడా ఎటువంటి పరిస్థితిలోనైనా తప్పకుండా చేయాలి. అన్నివేళలా బుద్ధిలో ఆ తండ్రి ఒక్కరే గుర్తు ఉండాలి. మిమ్మల్ని వారే చదివిస్తున్నారు మరియు వారి నుండే వారసత్వాన్ని తీసుకోవాలి. వారే మన బుద్ధి తాళాన్ని తెరిచారు. మొత్తం బ్రహ్మాండము, సూక్ష్మవతనము మరియు మొత్తం సృష్టి ఆదిమధ్యాంతాల జ్ఞానము మన బుద్ధిలో ఉంది. ఈ జ్ఞానము ద్వారానే మనం చక్రవర్తులుగా అవుతాము. కేవలం అదే నషాలో, ఆనందంలో ఉంటూ అందరికి వినిపించడం కూడా అదే విధంగా వినిపించాలి ఎందుకంటే పిల్లలైన మీరెవరైతే పక్కా బ్రాహ్మణులుగా అయ్యారో, వారికి ఎటువంటి చింతా లేదు, ఇందులో వాడిపోయే లేక చింతించే విషయమేదీ లేదు. ఇటువంటి మంచి అవస్థ కావాలి.

అంతిమంలో విజయము మనకు లభించనున్నదని మీరు అర్థం చేసుకున్నారు, లెక్కలేనంతమంది తమ వారసత్వాన్ని తీసుకునేందుకు వస్తారు. ఏమి జరిగినా కానీ మీ సేవా వృద్ధి జరుగుతూనే ఉంటుంది, కేవలం మీ నడవడిక దైవీగా ఉండాలి. అందులో ఏ విధమైన అసురీ గుణాలూ ఉండకూడదు. ఎవరితోనైనా కొట్లాడడము, గొడవపడడము, ఎవరితోనైనా చేదుగా మాట్లాడడము లేక లోలోపల ఏదైనా అత్యాశ, లోభము, క్రోధము... మొదలైనవేవైనా ఒకవేళ ఉంటే చాలా కఠినమైన శిక్ష అనుభవించవలసి ఉంటుంది, అందుకే ఎవరికీ దుఃఖాన్ని ఇవ్వకూడదు. అందరికీ సుఖపు మార్గాన్ని తెలియజేయాలి. ఎవరైనా చిన్న పిల్లలు ఉంటే, వారు చంచలంగా వ్యవహరించినా కానీ దెబ్బ వేయకూడదు, వారిని కూడా ప్రేమగా నడిపించాలి. ఇంట్లో కూడా చాలా యుక్తిగా నడుచుకోవాలి. చాలామంది ఇక్కడ చాలా బాగా అర్థం చేసుకుంటారు, ఇంటికి వెళ్తే వారిని మాయ హైరానా పరుస్తుంది. బాబా ఇది కూడా అర్థం చేయిస్తారు - పిల్లలూ, తుఫానులు జోరుగా వస్తూ ఉంటాయి, రోజురోజుకు తుఫానులు మరియు విఘ్నాలు వస్తూ ఉంటాయి, మీరు గాభరాపడకూడదు. తండ్రి అంటారు, మన ఈ రుద్ర జ్ఞాన యజ్ఞంలో లెక్కలేనన్ని విఘ్నాలు కలుగుతాయి, ఎందుకంటే ఇది కొత్త జ్ఞానము.

మీరు శాస్త్రాలను నమ్ముతారా అని ఎవరైనా అడిగితే, మీరు చెప్పండి - అవును, మేము నమ్ముతాము, ఇవన్నీ భక్తి మార్గపు శాస్త్రాలు. ఇది జ్ఞాన మార్గము. జ్ఞానేశ్వరుడైన తండ్రి అంటారు, నన్ను స్మృతి చేయండి, అంతే. నేను కూడా మీకు - తండ్రిని స్మృతి చేయండి అనే చెప్తాను. చేయండి, చేయకపోండి, అది మీ ఇష్టము. ఇప్పుడు ఇది నరకము, రావణ రాజ్యము. ఇప్పుడు తండ్రిని మరియు స్వర్గాన్ని స్మృతి చేయండి. మీరు గంగలోనైతే జన్మజన్మాంతరాలుగా స్నానము చేస్తూ వచ్చారు, అయినా ప్రపంచము పతితముగానే అవుతూ వచ్చింది. ఇప్పుడు తండ్రి అంటారు, ఇక చాలు, నన్ను స్మృతి చేయండి. ఎవరైతే ఇక్కడివారు ఉంటారో, వారి సంస్కారాలలోనే కనిపిస్తూ ఉంటుంది, వారు వెంటనే అర్థం చేసుకుంటారు.

ఇప్పుడు మీరు అనంతమైన వివేకవంతులు. తెలివైనవారిని వివేకవంతులు అని అంటారు. కావున మీరు అదే నషాలో ఉండాలి. ఇకపోతే దుఃఖము యొక్క విషయమేదీ లేదు, డ్రామా నడుస్తోందని మనం తెలుసుకున్నాము. మీరు అంటారు - వాహ్! మమ్మా వెళ్ళిపోయారు! ఆ పాత్రధారి ఇంకో పాత్రను అభినయించడానికి వెళ్ళారు. ఇందులో తికమకపడే, ఏడ్చే, దుఃఖపడే అవసరమేమీ లేదు. వారు ఏదో ఉన్నతమైన సేవను చేసేందుకు వెళ్ళారు. మీరు రోజురోజుకు ఉన్నతంగా అవుతూ ఉంటారు. ఎవరైనా శరీరాన్ని వదిలినా, వారు వెళ్ళి ఉన్నతమైన సేవనే చేస్తారు, అందుకే పిల్లలకు ఎటువంటి దుఃఖము కలగకూడదు. మమ్మాయే కాదు, అందరూ వెళ్తారు, నేను కూడా తండ్రి వద్దకు వెళ్ళాలి, మనకు బాబాతోనే పని ఉంది. అందరికీ బాబాతోనే పని ఉంది, మమ్మాకు కూడా బాబాతోనే పని ఉంది. ఇప్పుడు ఆమె వారి నుండి జ్ఞానాన్ని పొంది, సేవ చేసి, వేరే సేవ కొరకు వేరే పాత్రను అభినయించడానికి వెళ్ళారు. మనం సాక్షీగా అయి చూస్తాము. అంతేకానీ మమ్మా వెళ్ళిపోయారు, ఫలానావారు వెళ్ళిపోయారు, వీరు వెళ్ళిపోయారు... అని భావించడం కాదు. అరే, ఆత్మ సేవ కొరకు వెళ్ళింది. శరీరాలన్నీ బూడిదలోనే కలవనున్నాయి, అందుకే పిల్లలు ఎప్పుడూ ఎటువంటి చింత చేయకూడదు. అవును, ఇది నిజమే, తండ్రి యొక్క ఈ విద్యార్థి చాలా మంచి విద్యార్థి, ఈమె చాలా బాగా ఉండేవారు, బాగా అర్థం చేయించేవారు... అని మహిమ జరుగుతుంది. ఒకవేళ ఏ విధమైన సంశయం వచ్చినా అంతా సమాప్తము, పదవి కూడా భ్రష్టమైపోతుంది, అందుకే బాబా పిల్లలకు అర్థం చేయిస్తూ ఉంటారు - పిల్లలూ, ఎటువంటి చింత చేయకండి. ఏ డైరెక్షన్లు అయితే లభిస్తున్నాయో, వాటిని అమలలోకి తీసుకురండి. ఇదేమిటి, ఇలా అయిపోయింది అని భావించకండి. ఎవరైతే తండ్రిని మరియు జ్ఞానాన్ని మర్చిపోతారో, వారికే చింత కలుగుతుంది. పిల్లలైన మీరందరూ మాస్టర్ నాలెడ్జ్ ఫుల్. ఎవరి పాత్ర ఎలా ఉంటే అలా, అందులో మనమేం చేయగలము?

అచ్చా! రాత్రి అయితే అందరూ స్మృతిలో కూర్చున్నారు, మంచి సంపాదన జరిగింది. బాబా ఇక్కడికి వచ్చి పిల్లలను

చూస్తారు, ఇక్కడ పుష్పాల తోట తయారవుతోందని సంతోషిస్తారు. ఇప్పుడు బ్రాహ్మణులుగా ఉన్నారు, తర్వాత దేవీ-దేవతల పుష్పాల తోట తయారవ్వనున్నది. ఇప్పుడిక అందరూ పురుషార్థులుగా ఉన్నారు. మంచి పుష్పాలుగా తయారయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ముళ్ళను పుష్పాలుగా చేసే షో చేస్తారు. మీరు ఇక్కడ స్థిరంగా కూర్చోవాలి. బాబా చూడండి, ఎంత పక్కా చేస్తున్నారు. కేవలం నన్నే స్మృతి చేయండి అని బాబా ఆజ్ఞ లభించింది. ఎవరైనా ఏడిస్తే, ఏడ్చినవారు పోగొట్టుకుంటారు అని బాబా అంటారు. బాబా గమనిస్తున్నారు, ఎవరూ వాడిపోయిన పుష్పాలుగా లేరు కదా? అలా లేరు, అందరూ మహావీరులుగా ఉన్నారు. ఇటువంటి విఘ్నాలెతే రావలసిందే. ఇది డ్రామా, నిశ్చితము. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే జ్ఞాన సితారలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ నడవడికను దైవీ నడవడికగా తయారుచేసుకోవాలి. ఎప్పుడూ కొట్లాడకూడదు, గొడవపడకూడదు, చేదుగా మాట్లాడకూడదు, లోభము, అత్యాశ ఉండకూడదు. ఎవరికీ దుఃఖాన్ని ఇవ్వకూడదు. అందరికీ సుఖపు మార్గాన్ని తెలియజేయాలి.

2. ఏ విఘ్నములోనూ సంశయం కలగనివ్వకూడదు, డ్రామాలో నిశ్చితమై ఉన్నదానిని అర్థం చేసుకొని నషాలో ఉండాలి, చింత చేయకూడదు.

వరదానము:- సత్యమైన హృదయంతో తండ్రిని రాజీ చేసే మరియు సదా రాజీగా ఉండే రహస్య యుక్త భవ

ఏ పిల్లలైతే సత్యమైన హృదయంతో తండ్రిని రాజీ పరుస్తారో, బాప్ దాదా వారికి స్వయంలోని సంస్కారాలతో మరియు సంగఠనతో సదా రాజీగా అనగా రహస్యయుక్తముగా ఉండే వరదానాన్ని ఇస్తారు. స్వయంలోని లేక ఇతరులలోని సంస్కారాల రహస్యాన్ని తెలుసుకోవడము, పరిస్థితులను తెలుసుకోవడము, ఇదే రహస్యయుక్త స్థితి. సత్యమైన హృదయంతో తండ్రికి మీ లెక్కాపత్రాన్ని ఇవ్వడం ద్వారా మరియు స్నేహముతో ఆత్మిక సంభాషణ చేయడం ద్వారా సదా సామీప్యత అనుభవమవుతుంది మరియు గత ఖాతా సమాప్తమైపోతుంది.

స్లోగన్:- సత్యమైన హృదయంతో దాత, విధాత, వరదాతను రాజీ చేసేవారే ఆత్మిక ఆనందంలో ఉంటారు.